


# నీడలాంటి నిజం

## విన్నకోట సుశీలాదేవి

సాయంత్రం నాలుగ్గంటల వేళ !

విజయవాడ బస్సు స్టాండులో మచిలీపట్నం బస్సు కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాను

ఈమధ్య నేను తరుచూ విజయవాడ రావాల్సి వస్తోంది కారణం మరేం లేదు మా అన్నయ్యలు విజయవాడలో ఒక హోల్‌సేల్ బట్టలషాపు తెరిచారు ఆ షాపు చూడటానికి మేనేజరు, వర్కర్లు వున్నా పూర్తిగా వాళ్ళమీద వదిలిపెట్టడం నా కిష్టంలేదు అందుకే తరుచూ ఉదయంపూట బయలుదేరి ఇక్కడకు వచ్చి ఎక్కవుంట్లు చూసుకుని పని కాగానే మళ్ళా సాయంత్రం బందరు వెళ్ళి పోతున్నాను

సాయంత్రం వేళల్లో మచిలీపట్నం బస్టాపు ఎప్పుడూ జనంతో కిటకిటలాడుతూ వుంటుంది

కౌంటరులో టిక్కెట్టు తీసుకుని బస్సెక్కడం పెద్ద ప్రళయంలా వుంటుంది నాకు

నా అదృష్టవశాత్తూ ఈ రోజు ఎందుకనో ఒకరిద్దరు తప్పించి ఎక్కువ జనం లేరు జనం ఎక్కువ కాకముందే బస్సు వచ్చేస్తే బాగుండుననుకో సాగాను

ఇంతలో —

''మాష్టారూ ! టైమెంతయిందండి !'' అంటూ ఎవరో నన్ను పిలవడంతో ప్రక్కకు తిరిగాను

ఎవరో కుర్రాడు పదిహేనేళ్ళుంటాయేమో ? హిప్పీ జుట్టు జీన్స్ వేసుకున్నాడు

''టైమెంతయిందంటే !'' మళ్ళా అడిగాడు నేను వాచీ చూసుకుని టైము చెప్పాను

''ఇంకా ఈ బస్సు రాలేదే ?'' విసుక్కున్నా డతను

ఈ కాలపు కుర్రాళ్ళు ఏ మాత్రం ఆలస్యాన్ని భరించలేరు కదా యంత్ర యుగంలో పుట్టారు అన్నీ యాంత్రికంగా, రంచనుగా జరిగిపోవాలి వీళ్ళకు !

''ఎక్కడికెళ్ళాలి బాబూ !'' అంటూ బస్సు వచ్చేవరకూ నాకు కాలక్షేపంగా వుంటుందని అతడిని మాటల్లోకి దించాను !

''మచిలీపట్నం !''

''అక్కడ చదువుకుంటున్నావా ?''

''లేదండీ ! మా అమ్మకి ఒంట్లో బాగాలేదు! చూడటానికి వెడుతున్నాను !''

''ఏమిటి సుస్తీ !''

ఇక ఆ కుర్రాడు 'కీ' ఇచ్చిన బొమ్మలా తన తల్లిని గురించి— ఆవిడ అనారోగ్యాన్ని గూర్చి చెప్పడం మొదలెట్టాడు

అనవసరంగా కదిలించావే అనుకుంటూ నన్ను నేను తిట్టుకున్నాను ! అనాసక్తిగా అతడి మాటలు వింటూ చుట్టూ చూస్తున్న నాకొక దృశ్యం కనబడింది

ఎదురుగా వున్న మెట్లమీద ఒక వృద్ధురాలు— ఆమె ప్రక్కన పాతికేళ్ళ వ్యక్తి కూర్చుని వున్నారు

ఆమెని నేనీ బస్టాపులో చాలాసార్లు చూశాను ఇక్కడ నిలబడే జనాన్ని ముష్టి అడుక్కుంటూ వుంటుంది ''పాపం ! ముసలిది''ని జాలిపడి నేను కూడా అనేకసార్లు ఆమెకు ధర్మం చేశాను

నాకా ముసలిదానిమీద జాలి కాకుండా ఏదో ఆత్మీయతా భావం కూడా కలిగేది ఆమెలో నాకు తెలిసిన ఎవరిదో పోలిక లున్నట్లు అన్పించేది

''ఎవరివా పోలికలు ?'' అని నన్ను నేను చాలా సార్లు ప్రశ్నించుకున్నాను కానీ నా మనస్సుకు సమాధానం దొరికేది కాదు

నా తల్లి నేను పుట్టిన నెలరోజులకు చనిపోయిందిట ఆమె వుంటే ఈ వయసులోనే వుండేదేమో ?

కారణం ఏదైనా నేను విజయవాడ బస్సు స్టాండుకి వచ్చినప్పుడల్లా ఆమెకి డబ్బులివ్వగానీ వెళ్ళకపోతే నాకు తోచదు

నేను తరుచూ విజయవాడరావడం— వచ్చినప్పు డల్లా ఆమెకు డబ్బులివ్వడంతో ఆమె నన్ను బాగా గుర్తుంచుకుంది

నేను కనబడ్డప్పుడల్లా ''బాబూ !'' అంటూ పరుగుపరుగున నా దగ్గరికొచ్చి నిలబడేది

నేను డబ్బులివ్వగానే నిండుగా నన్నుదీవించి వెళ్ళేది అప్పుడు నా మనస్సుకెంతో తృప్తిగా వుండేది

ఇన్నాళ్ళూ ఆమె ముందువెనకలు ఎవ్వరూ లేని ఒంటరిది అనుకునేవాడిని కానీ ఇప్పుడాపక్కనున్న వ్యక్తినిచూస్తుంటే ఆమెకతడు బాగా సన్నిహితుడై వుండాలన్పిస్తోంది

అతనిచేతిలో ఏదో పొట్లంవుంది దానిని ఆమె చేతిలో పెట్టబోతున్నాడు కాని ఆమె నెట్టేస్తోంది

అతనేదో ప్రతిమాలుతున్నాడు ఆవిడ తల అడ్డంగా తిప్పుతోంది

ఉన్నకొద్దీ వాళ్ళ కంఠస్వరాలు పెద్దవై నా వరకూ వాళ్ళమాటలు విన్పిస్తున్నాయి

చుట్టుపక్కలవాళ్ళెవరూ వారిని గమనించడం లేదు ఎవరిగొడవలో వాళ్ళున్నారు కానీ నాకామెపై నున్న అభిమానమే నన్నావేపుకు ఆకర్షిస్తోంది

''అమ్మా ! తినమ్మా ! నీ కిష్టమని కొని తెచ్చా !'' అంటున్నాడతను

''నా కొద్దురా అబ్బీ !''

''పోనీ ఇంటికిపోదాం రామ్మా !''

ఆ బిచ్చగత్తె గబుక్కున లేచి నిలబడింది అతని చేతిలోనిపొట్లం లాక్కుని నేలకేసికొట్టి—

''నేను రాను రాను'' అంటూ ఎక్కడలేని ఓపికతో గబగబానడిచి వెళ్ళిపోయింది

క్రిందపడిపోయిన మిఠాయివేపు దీనంగా చూస్తూ కూర్చున్నాడతను

నా కతనిమీద జాలివేసింది వెళ్ళి అతడిని పలకరిద్దామా అనుకునేంతలో —

''మాష్టారూ ! బస్సు అదిగో నండి ! వస్తోంది !'' నా ప్రక్కనున్న కుర్రాడు అరిచాడు

నేను లేచి నిలబడ్డాను

ఇంతలో బస్సు రానేవచ్చింది ! అతడే నాకు కూడా టిక్కెట్టు తెచ్చాడు నేను బస్సులో కూర్చుని కిటికీలోనుండి బయటికి చూశాను

ఆ వ్యక్తి మెల్లగా లేచి బస్సుస్టాండు దాటి వెడుతున్నాడు

''ప్చ్ ! మా అమ్మ కెలావుందో మాష్టారూ!'' నా ప్రక్కన కూర్చున్న ఆ కుర్రాడు అంటున్నాడు

నేనతనివేపు సానుభూతిగా చూశాను

లోకంలో తల్లీబిడ్డల అనుబంధం ఎంతో గొప్పది ఒక్కొక్కప్పుడు కోపంలో ఏదైనా అనుకున్నా అవసరమొస్తే తల్లి కోసం బిడ్డ, బిడ్డ కోసం తల్లి ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధమవుతారు

హఠాత్తుగా నాకు ఇందాకటి దృశ్యమే జ్ఞాపకం వచ్చింది

వాళ్లిద్దరూ తల్లీకొడుకులు అయి వుంటారు ! ఆవిడ ఏదో కోపంతో ఇంట్లోంచి వచ్చేసి వుంటుంది బహుశ కోడలితో పేచీ వచ్చిందేమో ! ఇక్కడికొచ్చి ముష్టి అడుక్కుంటూ జీవిస్తోంది తల్లి ఇలా కష్టపడి జీవించడం ఇష్టంలేక ఆమెని ఇంటికి రమ్మని అడుగుతున్నాడు కొడుకు

కానీ ఆవిడ వెళ్ళడంలేదు ఆవిడ రాననేసరికి, అతను ఎంతగానో క్రుంగిపోయాడు

నేను ఈసారి వచ్చినపుడు ఆ బిచ్చగత్తెకు నచ్చచెప్పి ఇంటికి వెళ్ళమని చెప్పాలి

ఒక్క క్షణంపాటు — 'ఆ ముసలిదాని సంగతి నీకెందుకు ?' అని మనసు ప్రశ్నించింది

దానికి వెంటనే సమాధానం చెప్పాను ''ముసలిది, బిచ్చగత్తె అయితే ఏం ! మనిషి కాదా ! మానసికంగా నాకెంతో సన్నిహితురాలైంది పాపం !

ఈ వయసులో ఒంటరిగా వుండటం చాలా కష్టం ! కోడలికి ఇష్టం లేకపోయినా కొడుక్కి ఆమె అంటే ప్రాణం కదా ఇది చాలు ఆమె ప్రశాంతంగా జీవించటానికి ''

నేనిలా ఆలోచిస్తుండగానే బస్సు మచిలీపట్నం పొలిమేరల్లోకి అడుగుపెట్టింది

* * *

నేను మళ్ళా రెండ్రోజులకే విజయనాడ రావాల్సి వచ్చింది

కొట్లో పని చూసుకుని త్వరత్వరగా బస్సు స్టాపుకొచ్చాను

వెదకబోయిన తీగ ఎదురొచ్చినట్లు ఆ ముసల్ది సరిగ్గా నా స్టాపు దగ్గరే కూర్చుంది

నేను ఆమెకుదగ్గరగా వెళ్ళాను అవిడ తలెత్తి నా వేపు చూసి చిన్నగా నవ్వింది

నేను జేబులో నుండి పావలాకాసు తీసి అమె చేతిలో వేశాను

ఆమె నా కాళ్ళకు దణ్ణం పెట్టబోవడంచూసి నేను వెనక్కిజరిగి సిమెంటుబెంచీమీద కూర్చున్నాను

ఆమె కొంగునవున్న ముడి వూడదీసి తాన్లో వున్న డబ్బులు లెక్కపెట్టుకుంటోంది

''అవ్వా ! మొన్న నీ ప్రక్కన కూర్చున్న కుర్రాడు నీ కొడుకా !'' అని అడిగాను

ఆమె తలెత్తి నా వేపు చూసింది ఆమెకి వినబడలేదేమోనని మళ్ళా అన్నాను

''అవును బాబూ !'' అంది

''నిన్నెక్కడికి రమ్మని అడుగుతున్నాడు ?''

నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా—

''మీరిన్నారా బాబూ అదంతా !'' అనడిగింది

''అవునవ్వా ! విన్నాను ఇంటికి రమ్మంటున్నాడా ?''

అవునన్నట్లు తలూపింది

''నీ కొడుకేంపని చేస్తాడు ?''

''సిమ్మెంటుకంపెనీలో కూలీ బాబయ్యా !''

''మరింకేం హాయిగా నీ కొడుకుదగ్గర వుండకుండా నీ కెందుకీ తిప్పలు ?''

ఆమె మాట్లాడలేదు

కాలిమీద ముసురుతున్న ఈగల్ని తోలుకుంటోంది

ఆ కాళ్ళవేపు చూశాను

అరిగిపోయిన తోలుముక్కల్లావున్నాయి ఎడమ కాలిమీద ఎర్రనిపుండు దానిమీద వణుకుతున్నచేత్తో మెల్లగా రాసుకుంటోంది

ఆ చేతులు పీలగా ఎముకలమీద పల్చనితోలు కప్పినట్లుగావున్నాయి తిరిగిపోయి, మాసి పీలికలై వేలాడుతున్న చీరమీద చిరిగినదుప్పటి కప్పుకుంది బాగా ముడతలుపడ్డ ముఖం గాజు ముక్కల్లావున్న కళ్ళు వార్ధక్యంతో వణుకుతున్న తల

ఆమెని చూస్తున్నకొద్దీ ఎందుకో నా మనస్సు ద్రవించిపోసాగింది

''అవ్వా ! ఇలా బిచ్చమెత్తుకుంటూ ఒంటరిగా ఎలా వుంటున్నావు ! ఈ వయసులో ఒంటరితనం చాలా భయంకరం అవ్వా ! నీ కొడుకుదగ్గరికెళ్ళి హాయిగా వుండరాదూ అతడు చాలా మంచివాడిలా వున్నాడు నిన్నురమ్మని ఎంత బతిమిలాడుతున్నాడో చూడు పాపం !'' అంటూ నవ్వుచెప్పాను

అవ్వ క్షణంసేపు మాట్లాడలేదు

ఆ తర్వాత తలెత్తి నన్ను చూసింది ఆ గాజు కళ్ళల్లో నీళ్ళు చూసి చలించిపోయాను ఆమె తల విపరీతంగా వణుకుతోంది ఆమె పెదవులు కదుల్తున్నాయి ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నిస్తోంది ఎందుకో నోట్లోంచి మాట రావడం లేదు

''అవ్వా ! ఏమిటో చెప్పు ?''

''బాబూ !'' అంటూ ఆగిపోయింది ఆమె చెప్పబోయే విషయాల్ని వినాలనే ఆరాటంతో ముందుకి వంగాను

ఆక్షణంలో వాడి రాక నాకేమాత్రం సంతోషాన్ని కలిగించలేదు

''బస్సు కోసమా ! అది ఇప్పుడప్పుడే రాదులే ! అలా పోయి 'టీ' తాగొద్దాం రా !'' అంటూ నా చెయ్యి పుచ్చుకున్నాడు

'వీడిక నన్ను వదలడు' అనుకుంటూ లేచాను

''అవ్వా ! నేను వెళ్ళొస్తాను నువ్వు మాత్రం నీ కొడుకు దగ్గరకు వెళ్ళాలి ! తెలిసిందా ! లేకపోతే నాకు కోపం వస్తుంది !'' అన్నాను

ఆమె నావేపు దీనంగా చూసింది

తల్లి తనని విడిచిపోతుంటే బిడ చూసే




ఆమె పెదవులు అస్పష్టంగా కదుల్తున్నాయి

''బాబూ ! మరి !''

ఇంతలో —

''హల్లో కృష్ణ !'' అన్న పిలుపు విని ఉలిక్కిపడ్డాను

వెనక్కితిరిగి చూశాను

నా స్నేహితుడు రంగారావు

గబగబా నడుచుకుంటూ నా దగ్గరికి వచ్చాడు

''ఇక్కడేం చేస్తున్నావ్ ?'' అనడిగాడు

చూపది బలిపీఠం ఎక్కబోతున్న పశువు చూసే చూపది !

నా మనస్సు చివుక్కుమంది

ఆ క్షణంలో అవ్వ దగ్గరగా వెళ్ళి — ''అవ్వా ! నీకొచ్చిన కష్టమేమిటి ? నాకు చెప్పు నేను తీరుస్తాను '' అని చెప్పాలనిపించింది

కానీ రంగారావు శనిలా దాపరించాడు

''రారా కృష్ణ !'' అంటూ చెయ్యి పుచ్చుకుని

# నవభారత్ '83

5 సం॥లలో 50 లక్షలు సంపాదించే పందెంలో ఓ యువకుడు పడిన పాట్లు అతడి ప్రేమకోసం ఇద్దరు అమ్మాయిలు పడిన అగచాట్లు కరెంట్ వేవ్ కరెన్సీ నవల!

**డబ్బు డబ్బు · యండమూరి వీరేంద్రనాథ్ 20.00**

ఆరికను రద్దుచేయాలనే దీక్షతో ముందుకు సాగిన ఓ యువకుని వీరోచిత ప్రేమకథ

**అభిలాష · యండమూరి వీరేంద్రనాథ్ 20.00**

యండమూరి ప్రఖ్యాత నవలలు తులసిదళం తులసిలపై సంగీతారెడ్డి ఎక్కుపెట్టిన నవలా పేరడి!

**వేపమండలు · సంగీతారెడ్డి 10.00**

అమెరికా సరికొత్త నాగరికతలో అచ్చటి తెలుగు కుటుంబాలు ఎదుర్కొనే నిత్య జీవిత సమస్యలు. సంఘర్షణల పరిపూర్ణ నవలా చిత్రణ!

**ముఖపత్రసుందరి · యార్లగడ్డ కిమీర 10.00**

ఎటు వైపు నుంచి ఎలాంటి ప్రేమ దొరకని ఓ అభాగినిని ఆదుకున్న ఓ మంచిమనిషి నిండుమనసును చాటిచెప్పే నవల

**రాగమాలిని · ఇచ్ఛాపురపు జగన్నాథరావు 15.00**

అందమైన అక్క ఆత్మహత్యకు బావే కారణమని కల్లోలం సృష్టించిన ముద్దుల మరదలు నొవ్వకుండా కనువిప్పు కలిగించిన (హీరో) బావ కథ.

**మొగలిరేకులు · ఇచ్ఛాపురపు జగన్నాథరావు 10 00**

భార్య ప్రవర్తనతో మనసు గాయపడిన ఓ మంచి మనిషిని నిందిస్తున్న సమాజానికి అతని హృదయౌన్నత్యాన్ని చాటిచెప్పిన ఓ విచిత్ర గాథ

**ప్రేమించిన మనిషి · ఇచ్ఛాపురపు జగన్నాథరావు 10 00**

మత గ్రంధాల హెచ్చరికలు జ్యోతిష్యుల తీర్పులు ప్రఖ్యాత శాస్త్రజ్ఞుల అంచనాలు. 1999లో అంత్యదినం వచ్చితే మీరేమంటారో!

**1999లో జగత్ప్రళయం · జి.సి. కొండయ్య 10 00**

రకరకాల మనుషులు. రకరకాల ఆలోచన్లు. రకరకాల మానసిక ధోరణులు. అట్టివారికి తీర్చిదిద్దిన సలహాల సమాహారం

**మనస్తత్వాలు - సైన్సు · డా॥ సమరం 15.00**

ఇంట్లో ప్రతిఒక్కరికి ఏదోవొక సుస్తీ. గాబరాపడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలూ, తెలుసుకోవలసిన విషయాలు.

**హెల్త్ - సైన్సు · డా॥ సమరం 15.00**



**నవభారత్ బుక్ హౌస్**
**ఏలూరు రోడ్**
**విజయవాడ-520002**




లాగాడు ! నేను అతని వెనకే మెల్లగా నడిచాను

"బిచ్చగత్తెతో మాటలేమిటిరా ! నీకు ?" అంటూ రంగారావు అడిగాడు

నేనతని ప్రశ్నకు సమాధానం చెప్పలేదు

నా మనస్సు అవ్వని గురించే ఆలోచిస్తోంది "వీలైనంత త్వరలో వచ్చి అవ్వ బాధేమిటో తెలుసుకోవాలి" అనుకున్నాను !

* * *

కానీ – ఏవో అర్జంటు పనులవల్ల నేననుకున్నంత త్వరగా మళ్లా విజయవాడ వెళ్లలేకపోయాను బిజినెస్ పనిమీద మద్రాసు వెళ్లాల్సి వచ్చింది దాదాపు పదిహేను రోజులు అక్కడే వున్నాను

బందరు వచ్చిన వారానికి విజయవాడ బయలుదేరాను విజయవాడలో బస్సు దిగుతూ అవ్వ కోసం చూశాను

కానీ కనబడలేదు

యధాప్రకారం కొట్లో పని చూసుకుని సాయంత్రం మళ్లా బస్సు స్టాపుకి వచ్చాను కానీ అవ్వ కన్పించలేదు

'ఏమయిందో ?' అనుకున్నాను

ఆ రోజే కాదు

ఆ తర్వాత రెండుసార్లు విజయవాడ వచ్చాను కానీ అప్పుడు కూడా అవ్వ కన్పించలేదు

నా మనస్సు కీడుని శంకించబోయినా దాని నోరు నొక్కాను

"బహుశ కొడుకు దగ్గరి కెళ్లిందేమో ! అంతే అయి వుంటుంది" అనుకున్నాను

ఆ ఆలోచన నాకెంతో ఆనందాన్ని కలిగించింది 'పోన్లే పాపం ! ఇక సుఖపడుతుంది' అనుకుని తృప్తి చెందాను అంతేకాదు ! అవ్వ నా మాటలవలనే కొడుకి దగ్గరికి వెళ్లివుంటుంది అని అన్పించి కించిత్తు గర్వం కూడా కలిగింది నాకు !

ఆ తర్వాత మళ్లా పదిరోజులకు విజయవాడ వచ్చాను కొట్టుపని చూసుకుని విజయవాడ బస్సు స్టాపుకి వచ్చాను

నాలుగున్నరైంది

బస్సు ఇంకా రాలేదు

యధా స్థలంలో కూర్చుని బస్సుకోసం ఎదురు చూడసాగాను

ఇంతలో –

"అయ్యా' అన్న పిలుపు విన్పించి పక్కకు తిరిగి చూశాను

కాళ్లులేని కుంటాడు దేక్కుంటూ నా దగ్గరికొచ్చాడు

"అయ్యా ! ఇదిగో !" అంటూ జేబులోంచి ఒక సంచీ తీసి నాకిచ్చాడు

"ఏమిటిది ?"

"ఆ అవ్వ మీ కిమ్మందయ్యా !" అన్నాడు

సంచీ తీసి చూశాను

నా కళ్లు చెదిరిపోయాయి నోట్లు – చిల్లర సంచీ నిండుగా వున్నాయి క్షణంసేపు నాకు

నోట మాట రాలేదు

# మట్టి బొమ్మలు

మట్టి బొమ్మలు చేయటం సులభం ఖర్చు చాలా తక్కువ పెయింట్స్‌కి మాత్రం ఖర్చవుతుందంతే కానీ మన చేతితో సృష్టించిన యీ ముచ్చటైన సాలభంజికల్ని చూసుకుంటే కలిగే తృప్తితో పోలిస్తే అది చాలా కొద్ది! ఈ మట్టి బొమ్మలు చేయటానికేవిధమైన ట్రైనింగ్ కానీ, అనుభవం కానీ అవసరంలేదు. కావల్సిందల్లా కాస్త తీరుబడీ, ఓపికతోబాటు చేయాలనే ఆసక్తి మాత్రమే!

ఎండిన బంకమన్ను తీసుకుని రాళ్ళు, గడ్డలు లేకుండా పిండి జల్లెడతో జల్లించుకోవాలి జల్లించిన మట్టిలో ఒక్క చిన్న రాయికూడా వుండకూడదు అల్లాగే రైలు బొగ్గునుంచి వచ్చిన బూడిద కానీ, వరిపొట్టు (వూక) కాల్చగా వచ్చిన బూడిదని కానీ తీసుకుని జల్లించుకోవాలి శుభ్రపరిచి జల్లించిన మట్టి కనీసం బోర్న్‌విటా డబ్బా నిండా వచ్చేట్లయితే 6 లంగుళాల ఎత్తులో కూర్చున్న మీరాబాయి బొమ్మ రాగలదు కనుక ఎన్నిబొమ్మలు కావాలో ముందే షుమారుగా నిర్ణయించుకుని మట్టిని జల్లించుకోవాలి తీసుకున్న మట్టి మూడు వంతులుంటే, బూడిద ఒక వంతుండాలి తర్వాత ఆ మిశ్రమంలోనే పల్చటి తుమ్మజిగురు ఒక కప్పు కొలతతో పోసి బాగా కలియపెట్టాలి ఇక నీళ్ళుకూడా, ఒక్కసారిగా కుమ్మరించామంటే మట్టి అంతా పల్చబడిపోతుంది కనక, కొద్ది కొద్దిగ కలుపుకుంటే మంచిది

బొమ్మలు చేయటం ప్రారంభించే ముందు పనికిరాని బైండింగ్ అట్టని ఆధారంగా దానిమీద పెట్టి చేస్తే పని పూర్తయాక అట్టతోసహా ఎత్తి పక్కన పెట్టచ్చు బొమ్మ ఆకారం పాడవకుండా, బొమ్మంతా అయిపోయిందన్పించాక చేయి తడి చేసుకుని బొమ్మనంతా తడుముతూ పోతే గొగ్గులు గొగ్గులుగా లేకుండా నీట్‌గా వస్తుంది ఇక బొమ్మల్ని ఎవరికిష్టమైనవి వారు చేసుకోవచ్చు ఏమైన గ్రీటింగ్ కార్డ్సు కానీ, పుస్తకాల్లోని బొమ్మలు కానీ మోడల్స్‌గ పెట్టుకుని చేసుకుంటే పని మరీ సులభమవుతుంది బొమ్మలు చేయడం పూర్తయాక వాటిని నీడపట్టున 5, 6 రోజులు ఆరనివ్వాలి తర్వాత (7వ రోజున) వత్తులు బాగా తగ్గించిన స్టౌమీద అట్లపెనం పెట్టి యీ ఆరిన బొమ్మల్ని 5, 6 గంటలసేపు కాల్చాలి అలాగని మరీ బాగా నల్లగా మాడ్చాల్సిన అవసరంలేదు తర్వాత మళ్ళీ ఒక రోజలాగే వుంచాక మన కిష్టమైన రంగులు వేసుకోవచ్చు ఫేబ్రిక్ పెయింట్సు, ఎనామిల్ పెయింట్స్ అయితే ఆరిన తర్వాత తళతళ మెరుస్తూ వుంటాయి ఎనామిల్ పెయింట్స్ "శాంపిల్ టిన్స్" అని అడిగి తెచ్చుకుంటే చవకగా వస్తాయి నగలకి బంగారు, వెండి రంగులు కూడా దొరుకుతాయి

సంక్రాంతపుడు మన వైపు చాలాచోట్ల రకరకాల అందమైన మట్టి బొమ్మల్ని అమ్ముతుంటారు, తిరుణాల సందర్భంగా ఆ బొమ్మలన్నీ కొనాలన్పిస్తుంది అంత తళతళలాడుతూ మనసుని ఆకట్టుకుంటాయి యీ ప్రాణం లేని బొమ్మలు! అన్నీ ఎలానూ కొనలేం అంతంత డబ్బు పోసి ఇలా యింట్లో అపుడపుడు చేసి మనమే బోలెడు సాలభంజికల్ని పోగుచేసుకోవచ్చు చక్కగా!

**-శ్రీమతి అముదాలపల్లి లక్ష్మిగిరిధర్**



మట్టితోచేసినా చూడముచ్చటగొలిపే రకరకాల రంగుల బొమ్మలు

"అవ్వ ఏదీ?"

"సచ్చిపోయిందయ్యా!"

నేను స్తంభించిపోయాను

"అయ్యా! ఆ కొడుకు మంచోడుకాడయ్యా! పెళ్ళాం మాట విని లవ్వని ఇంట్లోంచి తరిమేశాడు అవ్వ ఇక్కడికొచ్చి బిచ్చమెత్తి బతికేది పైసలు కూడబెట్టింది అది తెలిసి ఆడు మళ్ళా వచ్చాడు పేమతో మాట్టాడేవాడు, ఇంటికి రమ్మనేవాడు కానీ అవ్వకు తెలుసు ఒదంతా పైసల మీది పేమని అందుకే ఎల్లలేదు మీరంటే అవ్వకెందుకో శానా ఇట్టం బాబూ! మీరు సెప్పారని ఎల్లింది కానీ ఆ కొడుకు అవ్వ దాచుకున్న పైసలియ్యమని అవ్వని కొట్టి సంపాడయ్యా!"

అతడి గొంతు బొంగురుపోయింది

నేను వినలేకపోయాను

తల్లి కోసం ప్రాణాలిచ్చే కొడుకులున్నారని విన్నాను కానీ డబ్బు కోసం తల్లి ప్రాణాలు తీసే కొడుకులున్నారని ఇప్పుడే తెలిసింది

ఆ కొడుకెటువంటివాడో అవ్వకు తెలుసు తెలుసుగనుక వెళ్ళలేదు కానీ నేను చెప్పానని వెళ్ళింది

అంటే అంటే ఒక విధంగా అవ్వ మరణానికి నేనే కారణమా?

నా శరీరం చల్లబడినట్లయింది

ఎలాగో శక్తిని కూడదీసుకుని — "ఈ డబ్బు ఎక్కడిది?" అనడిగాను

"అవ్వ తన డబ్బంతా నా దగ్గర దాచిందయ్యా! ఒకసారి మిమ్మల్ని సూపించి మీకిమ్మంది!" అన్నాడు

నేనేం మాట్లాడలేదు

ఆ క్షణంలో నాకు ఆనాటి అవ్వ చూపు, ఆమె ఏదో చెప్పాలని ప్రయత్నించడం — జ్ఞాపకం వచ్చాయి నా గుండె ద్రవించిపోయింది

"అయ్యా! నేను పోతుండా?"

"అవ్వ నాకిది ఎందుకిచ్చిందో?" నాలో నేను అనుకున్నట్లుగా అన్నాను

"ఏమోనయ్యా!" అన్నాడు చేతులతో పక్కకు తిరుగుతూ

వాడు వెళ్ళిపోతున్నాడు

నేను సంచీవేపు చూశాను

ఆ సంచీలో వున్నది డబ్బు కాదు ఆమె తన మనసులోని ఆప్యాయతంతా ఇలా మూటగట్టి ఇచ్చినట్లుంది

తనంటే ఆమె కెందుకింత ప్రేమ

ఏమిటీ అనుబంధానికి అర్థం!

ఆలోచిస్తున్న నా మనస్సులో చటుక్కున ఒక సంఘటన మెదిలింది

వారం రోజుల క్రితం మా పెద్ద వదిన ఎవరితోనో అంటోంది!

"మా చిన్నమరిది నెలల పిల్లాడుగా వున్నప్పుడు పోతపాలు పడేవి కావు పాలు చాలక చిక్కిపోతుంటే మా ఇంటి ప్రక్క గుడిసెలో వుండే ఒకావిడ పాలిచ్చి బ్రతికించింది ఆ మహాతల్లి ఇప్పుడెక్కడుందోగానీ!"

ఆ మాటలు గుర్తుకు వచ్చాయి

ఆ చిన్నమరిదిని నేనే

అయితే — ఆ మహాతల్లి — ఈ తల్లికాదుగదా!

నా శరీరం ఝల్లుమంది

అవును! ఈమే అయివుంటుంది లేకపోతే నా మీద ఎందుకింత అభిమానం చూపిస్తుంది!

ఆమెలోని మాతృత్వం నన్ను గుర్తుపట్టింది

కానీ ఆమె పాలు త్రాగిన నేనే ఆమెని గుర్తుపట్టలేకపోయాను

అంతేకాదు ఆనాడు పాలిచ్చి నన్ను చావు నుండి రక్షించిన ఆ తల్లిని ఈనాడు నేనే చంపుకున్నాను

అసలైన హంతకుడు ఈ కొడుకే!

భరించలేని ఆ ఆలోచనల్తో నా గుండె బరువెక్కింది

నా చేతిలోని ఈ నిధి కాదు — కాదు ఆమె నా కందించిన ఈ మమతల పెన్నిధి నాకు మోయలేని భారమైంది! ★